సూర్య 18వ వసంతంలోకి ...
www.suryaa.com
ఆదివారం 09 ఫిబ్రవరి 2025 , పేజీలు 05
అదిలాబాద్ - మంచిర్యాల

సూర్య తెలుగు దినపత్రిక
www.suryaa.com
★ నిర్మల్ ★ కొమురంభీం ఆసిఫాబాద్

# విద్యార్థులు వార్షిక పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించాలి

## - జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే



**ఆసిఫాబాద్ ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్**

వార్షిక పరీక్షలలో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. శనివారం జిల్లాలోని రెబ్బెన మండల కేంద్రంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి 10వ తరగతి విద్యార్థులకు బోధన అంశాలు, మెళకువలు, పాఠ్యాంశాలను బోధించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 10వ తరగతి వార్షిక పరీక్షలలో జిల్లాను ముందంజలో ఉంచాలని, ఉపాధ్యాయులు విద్యార్థులపై ప్రత్యేక దృష్టించాలని తెలిపారు. ముఖ్యంగా గణితం, సైన్స్, ఇంగ్లీష్ సబ్జెక్టులపై విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో బోధన చేయాలని, తరగతిలో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారిపై ప్రత్యేక దృష్టి సారించాలని, అదనపు తరగతులను నిర్వహించి పరీక్షలకు సన్నద్ధం చేయాలని తెలిపారు. తరగతులకు గైర్హాజరు అయ్యే విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడి క్రమం తప్పకుండా విద్యార్థులు పాఠశాలకు హాజరయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పరీక్షలు సమీపిస్తున్నందున విద్యార్థులు ఎలాంటి భయం, ఒత్తిడి లేకుండా పరీక్షలకు హాజరయ్యేలా తరగతులు నిర్వహించాలని తెలిపారు.మండల తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి రిజిస్టర్లు, రికార్డులు, భూ భారతి (ధరణి) దరఖాస్తుల నిర్వహణను పరిశీలించారు. వివిధ రకాల ధ్రువపత్రాల కొరకు అందిన దరఖాస్తులను నిబంధనల ప్రకారం పరిశీలించి నిర్ణీత గడువులోగా జారీ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. రిజిస్ట్రేషన్, విరాసత్, పాలు పంపకం కొరకు వచ్చే స్లాట్ లను క్షేత్రస్థాయిలో పరిశీలించి ఎలాంటి వివాదాలకు తావు లేకుండా పరిష్కరించాలని తెలిపారు. వివిధ పనుల నిమిత్తం కార్యాలయానికి వచ్చే ప్రజల పట్ల మర్యాదగా ప్రవర్తించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ రామ్ మోహన్, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఎన్నికల నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలి



## - జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :**

మెదక్-నిజామాబాద్-ఆదిలాబాద్-కరీంనగర్ ఉపాధ్యాయ, పట్టభద్రుల నియోజకవర్గాల శాసనమండలి సభ్యుల ఎన్నికలతో పాటు స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో మంచిర్యాల, బెల్లంపల్లి రాజస్వ మండల అధికారులు శ్రీనివాస్ రావు, హరికృష్ణ, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి గణపతిలతో కలిసి నోడల్ అధికారులు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, ఎన్నికల సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ శాసనమండలి సభ్యుల ఎన్నికలు,పంచాయతీ ఎన్నికలను జిల్లాలో భారత ఎన్నికల సంఘం నిబంధనలకు లోబడి సమర్థవంతంగా నిర్వహించాలని అన్నారు.జిల్లాలో పట్టభద్రుల శాసనమండలి సభ్యుల ఎన్నిక కొరకు 40 పోలింగ్ కేంద్రాలు, ఉపాధ్యాయ శాసనమండలి సభ్యుల ఎన్నిక కొరకు 18 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని,తదనగుణంగా ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్, ఇతర ప్రిసైడింగ్ అధికారుల జాబితా తయారు చేయాలని, పోలింగ్ పర్సనల్, సెక్టార్ అధికారులకు డిస్పాచ్ అండ్ రిసెప్షన్ శిక్షణ అందించాలని, ప్రతి పోలింగ్ కేంద్రం గ్రౌండ్ ఫ్లోర్‌లో ఉండేలా చూడాలని తెలిపారు. ( మిగితా...2లో )

# నర్సరీల్లో పెంచుతున్న మొక్కలను సిద్ధం చేయాలి

## - జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్

**దిలావార్‌పూర్ ఫిబ్రవరి 8,సూర్య మేజర్ న్యూస్**

వనమహోత్సవం కార్యక్రమం ప్రారంభం నాటికి నర్సరీల్లో పెంచుతున్న మొక్కలను సిద్ధం చేయాలని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ అధికారులను ఆదేశించారు.శనివారం దిలావార్‌పూర్ మండలంలోని న్యూలోలం గ్రామంలో పర్యటించారు. మొదట గ్రామంలో గల నర్సరీని సందర్శించి నర్సరీలో పెంచుతున్న మొక్కలను పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ కార్యదర్శి, ఉపాధి హామీ క్షేత్ర సహాయకులకు పలు కీలక సూచనలు చేశారు.ఈ సంవత్సరం వనమహోత్సవ కార్యక్రమం ప్రారంభోత్సవం నాటికి మొక్కలను అందుబాటులోకి తీసుకురావాలన్నారు. ఎప్పటికప్పుడు మొక్కలకు నీరును, పోషకాలను అందిస్తూ, మొక్కల ఎదుగుదలను పరిశీలిస్తూ ఉండాలన్నారు. అనంతరం గ్రామంలోని అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించారు. అంగన్వాడీ కేంద్రంలో పిల్లలకు అందిస్తున్న ఆహార పదార్థాలు నాణ్యంగా ఉన్నాయని నిర్వాహకులను అభినందించారు. ఎల్లప్పుడు పిల్లలకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలన్నారు. అంగన్వాడీలో పిల్లలను ఆకట్టుకునే విధంగా ఏర్పాటు చేసిన ఆట బొమ్మలు, పెయింటింగ్స్ తదితర సౌకర్యాలపై అంగన్వాడి టీచర్ ను అభినందించారు. అంగన్వాడీ పరిసరాల్లో నిరంతరం మెరుగైన పారిశుద్ధ్యం నిర్వహించాలన్నారు. చిన్నపిల్లలతో అదనపు కలెక్టర్ కాసేపు సరదాగా గడిపారు. ఆ తర్వాత గ్రామంలో గల చెత్త సెరిగేషన్ కేంద్రాన్ని పరిశీలించి పలు సూచనలు చేశారు. సరిగేషన్ కేంద్రాన్ని సమర్థవంతంగా నిర్వహించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమాలలో నిర్మల్ సిడిపిఓ నాగమణి, పంచాయతీ కార్యదర్శి శ్రావణ్, ఉపాధి హామీ క్షేత్ర సహాయకులు మహేష్, అంగన్వాడీ టీచర్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.





# శ్రీరాంపూర్ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన మంచిర్యాల డిసిపి భాస్కర్

**శ్రీరాంపూర్, ఫిబ్రవరి 08, సూర్య మేజర్ న్యూస్:**

రామగుండం పోలీస్ కమిషనర్ సీపీ శ్రీనివాస్ ఆదేశాల మేరకు మంచిర్యాల జోన్ పరిధిలోని శ్రీరాంపూర్ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసి,సిబ్బంది పని తీరు గురించి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ సిబ్బంది ప్రతి ఒక్కరూ క్రమశిక్షణతో విధులు నిర్వర్తించాలని సిబ్బందికి సూచించారు. ముఖ్యముగా దొంగతనాలు ఇతర నేరాల గురించి శ్రీరాంపూర్ ఏరియాలోని అన్ని కాలనీలో నిత్యం పెట్రోలింగ్ చేయాలి అని తెలిపినారు.అన్ని వార్డుల్లో సీసీ టీవీ కెమెరాలు ఏర్పాటు చేసుకునేలా చూడాలని ముఖ్యముగా ఆక్సిడెంట్ జరగడానికి గల కారణాలు బ్లాక్ స్పాట్స్ ఇతర కారణాలు తెలుసుకొని భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని, ఫిర్యాదు దారులతో మర్యాదగా ప్రవర్తించాలి అని సిబ్బందికి తెలియజేశారు. పోలీస్ స్టేషన్ సిబ్బంది ఆరోగ్య పరిస్థితులు గురించి అడిగి తెలుసుకున్నారు .ఈ కార్యక్రమంలో శ్రీరాంపూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ వేణు చందర్, ఎస్ఐలు సంతోష్,లక్ష్మీ ప్రసన్నలు స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.






### మా ముప్పై ఏళ్ళ పోరాట

# ఫలితమే ఎస్సీ వర్గీకరణ

## - ఈ విజయం మాదిగ అమరవీరులకు అంకితం

## - మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చిలుక రాజనర్సు




**బెల్లంపల్లి, ఫిబ్రవరి 8, సూర్య మేజర్ న్యూస్:**

మా ముప్పై ఏళ్ళ పోరాట ఫలితమే ఈ ఎస్సీ వర్గీకరణ. ఈ విజయం మాదిగ అమరవీరులకు అంకితం అని మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్ చిలుక రాజనర్సు మాదిగ పేర్కొన్నారు.ముఖ్యంగా మాదిగల న్యాయమైన డిమాండ్. ఎస్సీ ఏబిసిడి వర్గీకరణ కోసం గత 30 ఏళ్ళుగా యావత్ మా మాదిగ జాతి విద్య, ఉద్యోగ రాజకీయ, సంక్షేమ రంగాలలో, వెనకబాటు తనాన్ని నిరసిస్తూ గల్లి నుండి ఢిల్లీ వరకు నిరంతరం ఉద్యమాలు చేశామని, ఆ ఉద్యమ ఫలితమే గత సంవత్సరం ఆగస్టున మన దేశ అత్యున్నత న్యాయస్థానం చీఫ్ జస్టిస్ చంద్ర చూడ్ నాయకత్వాన ఏడుగురు సభ్యుల ధర్మాసనం తీర్పు అన్నారు. ఈ సందర్భంగా వారికి మా మాదిగ జాతి రుణపడి ఉంటామని పేర్కొన్నారు.మా 30 ఏళ్ల న్యాయమైన ఎస్సీ ఏబిసిడి వర్గీకరణ న్యాయమైందని సుప్రీమ్ కోర్టు తీర్పును ( మిగితా...2లో )

### ఎన్నికల నిర్వహణ

# పకడ్బందీగా చేపట్టాలి

### - జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్





**మొదటి పేజీ తరువాయి...**

ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలవుతున్న సందర్భంగా ఎవరైనా నిబంధనలను ఉల్లంఘించినట్లయితే మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ క్రింద చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ నేపథ్యంలో పంచాయతీ ఎన్నికల నిర్వహణలో భాగంగా ఎన్నికల సామాగ్రి పంపిణీ, రిసీవింగ్ కౌంటర్, అనౌన్స్మెంట్ స్టేజ్ 1 క్రింద ఆర్.ఓ.,ఎ.ఆర్.ఓ, స్టేజ్ 2 లో ఆర్. ఓ. లను త్వరగా నియమించాలని, ఈనెల 10వ తేదీ ఉదయం స్టేజ్ 1 ఆర్.ఓ.,ఎ.ఆర్.ఓ.లకు, మధ్యాహ్నం స్టేజ్ 2 ఆర్. ఓ. లకు మాస్టర్ ట్రైనర్ల ద్వారా తమకు కేటాయించిన విధుల నిర్వహణపై శిక్షణ అందించాలని తెలిపారు. పోలింగ్ పర్సనల్ (పి.ఓ, ఏ.పీ.ఓ.)లకు సంబంధించిన డాటా ఎంట్రీ పూర్తయిందని, వారికి కేటాయించిన మండలాలలో బ్యాచ్ లుగా విభజించి శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. మండల ప్రత్యేక అధికారులు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, మండల పంచాయతీ అధికారుల సహాయంతో శిక్షణ ఇవ్వాలని తెలిపారు. సంబందిత తహసిల్దార్, మండల ప్రత్యేక అధికారులు, మండల పంచాయతీ అధికారులు ప్రత్యక్షంగా పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేయాలని, పోలింగ్ కేంద్రాలు ప్రభుత్వ భవనాలలోనే ఉండేలా చూడాలని, అన్ని సౌకర్యాలు కల్పించాలని, త్రాగునీరు, పారిశుధ్యం, మూత్రశాలలు, నిరంతర విద్యుత్ సరఫరా ఇతర మౌలిక సదుపాయాల కల్పనపై సంబంధిత అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. ఎన్నికల నిర్వహణలో అవసరమైన బ్యాలెట్ బాక్సుల సంఖ్య సరి చూసుకోవాలని, మరమ్మతులు,పెయింటింగ్ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని తెలిపారు.ఈ నెల 15వ తేదీలోగా అధికారులు, సిబ్బంది శిక్షణ కార్యక్రమం మండల కేంద్రాలలో మండల ప్రత్యేక అధికారుల సమక్షంలో పూర్తి చేయాలని తెలిపారు. రూట్ మ్యాప్ సిద్ధం చేయాలని, కమ్యూనికేషన్ ప్లాన్ లో భాగంగా పంచాయతీ కార్యదర్శి, మండల పరిషత్ అభివృద్ధి అధికారి, తహసిల్దార్, రాజస్వ మండల అధికారులు, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి, ఇతర అధికారుల కాంటాక్ట్ వివరాలు నమోదు చేయాలని తెలిపారు. జెడ్.పి.టి.సి., ఎం.పి.టి.సి. ఎన్నికలకు సైతం నోడల్ అధికారులను నియమించడం జరిగిందని, ఆర్.ఓ, ఏ.ఆర్.ఓ.ల జాబితా సిద్ధంగా ఉందని తెలిపారు. నోటిఫికేషన్ విడుదల తర్వాత సంబంధిత గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగే విధంగా సమావేశాలు నిర్వహించి అవసరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో నోడల్ అధికారులు, ఎన్నికల విభాగం అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మా ముప్పై ఏళ్ళ పోరాట ఫలితమే ఎస్సీ వర్గీకరణ

### - మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చిలుక రాజనర్సు

**మొదటి పేజీ తరువాయి...**

వెలువరించిన వెంటనే మన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి స్పందించి నేనే మొదట ఎస్సీ వర్గీకరణ అమలు చేస్తా అని మాట ఇచ్చి ఇచ్చిన మాట ప్రకారం వర్గీకరణ చేపట్టిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాము అలాగే ముఖ్యమంత్రి నాయకత్వంలో మాదిగల హక్కులను కాపాడుతు అభివృద్ధికి బాటలు వేస్తామన్నారు. ఎస్సీ వర్గీకరణ కోసం తన భార్య పిల్లను వదులుకొని ఉద్యమం కోసం నిరంతరం ఉద్యమించిన ప్రతి ఒక్క మాదిగ బిడ్డదే విజయం మరి ముక్యంగా ఎవరి జనాభా దామాషా వారికి తగిన వాటా ఇవ్వాలని, గత నెల ఆదిలాబాద్ కి వచ్చిన ఏక సభ్య కమిషన్ షామీమ్ అక్తర్ కి తెలియ పరచడం జరిగిందని, 70 శాతం ఉన్న మాదిగలకు 11 శాతం వాటా ఇవ్వాలని డిమాండ్ చేయాలని డిమాండ్ చేస్తూ ఈ ఎస్సీ వర్గీకరణ ఉద్యమానికి పూర్తి సహకారం అందించిన రాజకీయ పార్టీలు టిడిపి, బిజెపి, కాంగ్రెస్, బియారెస్ పార్టీలకు, మరి ముఖ్యంగా ఈ ఉద్యమానికి అన్ని విదాలుగా సహకించి మా ఉద్యమాన్ని ముందుకు నడిపిన యావత్ సమాజానికి మా మాదిగ జాతి పక్షాన హృదయ పూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాము అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్కిళ్ల దుర్గయ్య రాష్ట్ర కార్యదర్శి, కోళ్ల రమేష్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, ఆకునూరి రాజ కుమార్ జిల్లా ప్రధాన కార్యదర్శి, కుష్ణపెల్లి రాజలింగు జిల్లా అధికార ప్రతినిధి, ఇదిగిరాల ప్రసాద్ జిల్లా కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

## ఇచ్చోడ హైవే 44 రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి మరొకరికి తీవ్ర గాయాలు

**ఇచ్చోడ, ఫిబ్రవరి 08,సూర్య మేజర్ న్యూస్**

మండలం లోని జున్ని క్రాస్ రోడ్డు సమీపంలో నేషనల్ హైవె 44 పైన రాత్రి సుమారు 9.00 గంటలకు ఒక ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది అంకుస్ గాయక్వాడ్ (34) సంవత్సరాలు,అతని భార్య జ్యోతి(29)సంవత్సరాలు, పిల్లలు ఆదిప్ అలాగే అనన్య. చంద్రాపూర్ జిల్లాకు చెందిన జీవితి ఘడ్ చందూర్ గ్రామం చంద్రాపూర్ నుండి జున్ని గ్రామానికి తన బంధువుల ఇంటికి బస్సులో వచ్చి రోడ్డు దాటి జున్నికి నడిచి పొయె సమయంలొ గుర్తు తెలియని కార్ అంకుష్,జ్యోతిలను ఢీకొట్టింది, దీనిలో అంకుష్కు రక్తస్రావం అయింది అలాగే జ్యోతి అక్కడికక్కడే మరణించింది. మరణించిన జ్యోతిని గాయపడిన అంకుష్ ను ఇద్దరిని రిమ్స్ ఆసుపత్రికి తరలించనైనది.

## ఢిల్లీ విజయంతో తిర్యాణి మండలంలో బిజెపి పార్టీ సంబరాలు

**తిర్యాని ఫిబ్రవరి 8 సూర్య మేజర్ న్యూస్**

ఢిల్లీలో 27 సంవత్సరాల తర్వాత బిజెపి పార్టీ విజయకేతనం ఎగరవేయడంతో తిర్యాణి మండలంలోని స్థానిక కొమురం భీం చౌరస్తాలో బిజెపి పార్టీ శ్రేణులు టపాసులు కాల్స్ మిఠాయిలు పంచుతూ సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా పార్టీ మండల సీనియర్



నాయకుల మడావి సీతారాం మాట్లాడుతూ. అవినీతిపైన ఢిల్లీ ప్రజలు అంతిమ యుద్ధం ప్రకటించారని తెలిపారు. తెలంగాణలో కూడా అవినీతి పాలన జరుగుతుందని ప్రజలంతా గమనిస్తున్నారని పేర్కొన్నారు. రానున్న ఎమ్మెల్సీ ఎన్నికలలో విజయ్ కేతనం ఎగరవేయడం ఖాయమని ఆశాభావం వ్యక్తం చేశారు.కేంద్రంలోని ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వాన్ని దేశ ప్రజలు బలపరుస్తున్నారని చెప్పడానికి ఢిల్లీ ఎన్నికలే నిదర్శనమని అన్నారు.రాష్ట్రంలోని కాంగ్రెస్ నాయకులు ప్రధాని నరేంద్ర మోడీ దిష్టిబొమ్మలు దానం చేయడం విమర్శించడం ఇకనన్న మానుకోవాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల నాయకులు పులి వెంకటేష్ రంగు అరుణ్ కుమార్ గౌడ్, గాయంగి తిరుపతి, తోడసం భాస్కర్, తొంగల తిరుపతి ,కుమార్ ,హన్మంతరావు ,మంగ రాజేష్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్.అంబేద్కర్ సమాజ్ రత్న రాష్ట్రీయ అవార్డుకు ఎంపిక

**వాంకిడి,సూర్య మేజర్ న్యూస్**



మండల కేంద్రానికి చెందిన బిఎస్ఐ జిల్లా అధ్యక్షుడు అశోక్ మహెూల్కర్, సమతా సైనిక్ దళ్ ఆసిఫాబాద్ ఇంచార్జీ దుర్గం సందీప్లను బిఆర్.అంబేద్కర్ సమాజ్ రత్న రాష్ట్రీయ అవార్డుకు ఎంపిక చేసినట్లు అఖిల భారత గురు రవిదాస్ సమతా పరిషత్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు మధు బావల్కర్ తెలిపారు. ఈ నెల 12న ఆదిలాబాద్లో నిర్వహించే గురు రవిదాస్ 648వ జయంతి సందర్భంగా అవార్డుల ప్రధానోత్సవం జరుగుతుందని తెలిపారు. అంబేద్కర్ ఆశయ సాధనలో భాగంగా కార్యక్రమాలు నిర్వహించడం, ప్రజల్లో చైతన్యం నింపడం వంటి కార్యక్రమాలు చేపడుతుండటంతో వాంకిడి నుంచి ఇద్దరిని ఎంపిక చేయడం జరిగిందన్ని అన్నారు. అలాగే ఈ నెల ఢిల్లీ వేధికగా నిర్వహించే కార్యక్రమంలో ఇద్దరిని సన్మానించడం జరుగుతుందని పేర్కొన్నారు.

## మాజీ కౌన్సిలర్ సువర్ణ ఔదార్యం

### -తన కుమారుని పేరును ఇండ్ల జాబితాలో తొలగింపు

### -నిరుపేదలకు అవకాశం ఇవ్వాలని సూచన

**లక్షెట్టిపేట, ఫిబ్రవరి 08, సూర్య మేజర్ న్యూస్:**

మున్సిపాలిటీ లోని 14 వార్డ్ మాజీ కౌన్సిలర్ చింత సువర్ణ ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో నిరుపేదలకు అవకాశం కల్పించాలని తన ఔదార్యాన్ని చాటారు. వివరాల్లోకి వెళితే ఇటీవల ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో నిరుపేదలకు అవకాశం కల్పించాలని నిర్ణయించిన సంగతి తెలిసిందే. మున్సిపాలిటీ అధికారుల సర్వేలో అనుకోకుండా స్వయంగా తన కుటుంబ సభ్యులకు కూడా ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక జాబితాలో పేరు రావడంతో ఆ విషయం తెలుసుకున్న మాజీ కౌన్సిలర్ వెంటనే తన వారి పేర్లను లబ్దిదారుల జాబితా నుంచి తొలగించాలని, ఇతర నిరుపేద కుటుంబాలకు ఆ ఇండ్లు కేటాయించాలని వార్డ్ ఆఫీసర్ మానసకు సూచించారు. దీంతో వార్డ్ ఆఫీస్ కౌన్సిలర్ సూచన మేరకు కౌన్సిలర్ కుటుంబ లబ్దిదారుల పేర్లను వెంటనే తొలగించినట్లు పేర్కొన్నారు.తమ ప్రభుత్వం నిరుపేదల పక్షపాతి అని, పేదలకు ఎల్లవేళలా అండగా ఉంటామని, ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు అడుగు జాడల్లో నడుస్తూ ప్రజలకు అండగా నిలబడతామన్నారు. అనుకోకుండా లబ్దిదారుల జాబితాలో వచ్చిన కుటుంబ సభ్యుల పేర్ల తొలగింపు, నిరుపేదలకు ఆ ఇండ్లు కేటాయించాలని అధికారులను కోరడంతో వార్డ్ కౌన్సిలర్ చింత సువర్ణ నిజమైన ప్రజా సేవ పట్ల వార్డు ప్రజలు అభినందనలు తెలిపారు.

గోల్డెన్ లీఫ్ స్కూల్ లో దారుణం..

## విద్యార్థిపై వార్డెన్ అమానుష దాడి

### మిషన్ భగీరథ పైపుతో చితక బాదిన వైనం - వార్డెన్ పై కేసు నమోదు

**ఇచ్చోడ,ఫిబ్రవరి 08,సూర్య మేజర్ న్యూస్**

గుడిహత్నూర్ మండలంలోని లింగాపూర్ గ్రామానికి చెందిన మోతేవార్ సంతోష్ (12) అనే విద్యార్థి ఇచ్చోడ లోని గోల్డెన్ లీఫ్ ప్రైవేట్ పాఠశాలలో 7 వ తరగతి అభ్యసిస్తున్నాడు. ఇదే పాఠశాలకు చెందిన హాస్టల్లో ఉంటున్నాడు. చక్కగా చదువుకోవడం లేదంటూ అడిగిన ప్రశ్నలకు సరైన సమాధానాలు చెప్పడం లేదంటూ హాస్టల్ వార్డెన్ నిరంజన్ శుక్రవారం ఉదయం హాస్టల్లో ఆ విద్యార్థి పై చేయి చేసుకున్నాడు.అక్కడితో ఆగకుండా మిషన్ భగీరథ వాటర్ పైఫ్తో విచక్షణారహితంగా కొట్టడంతో బాలుడి వీపు,మోచేతులపై వాతలు తేలాయి. చితకబాదిన ఘటన గురించి హాస్టల్ వెంటనే బాధిత విద్యార్థి తల్లిదండ్రులకు సమాచారం అందించదాంతో తల్లిదండ్రులు మారేభా, సువర్ణ సాయంత్రం హాస్టల్కు చేరుకుని వార్డెన్తో పాటు ప్రిన్సిపల్ను నిలదీశారు. వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసారు. వార్డెన్ పై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తిరుపతి తెలిపారు.



## జన్నారంలో బిజెపి సంబరాలు

**జన్నారం, ఫిబ్రవరి 08, సూర్య మేజర్ న్యూస్ :**

దేశ రాజధాని ఢిల్లీలో జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో బిజెపి ప్రభుత్వం ఏర్పడే విధంగా ఎమ్మెల్యేలు గెలుపొందడం పట్ల శనివారం మండల



బిజెపి నాయకులు టపాకాయలు కాల్చి, స్వీట్లు పంచుకుంటూ సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు రితీష్ రాథోడ్, జన్నారం మండల అధ్యక్షులు గుండవరపు మధుసూదన్ రావు, జిల్లా మండల నాయకులు అజ్మీర బద్రీనాథ్, బేడద గోపాల్, బోడ తిరుపతి, గోలి చందు, బురగడ్డ జగన్, తదితరులు పాల్గొన్నారు.

## బుర్ర రమేష్ గౌడ్ ను సన్మానించిన బీజేపీ నాయకులు

**కడెం, ఫిబ్రవరి 08,సూర్య మేజర్ న్యూస్ :**

అదిలాబాద్ పార్లమెంటు పరిధిలోని కేంద్ర ప్రభుత్వ టెలీ కమ్యునికేషన్ మంత్రిత్వ శాఖ బీఎస్ఎన్ఎల్ సలహా కమిటీ సభ్యునిగా బుర్ర రమేష్ గౌడ్ నియమించిన విషయం తెలిసిందే,అయితే శనివారం మాసాయిపేట బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో కార్యకర్తలు రమేష్ గౌడ్ ను శాలువాతో సన్మానించరు. ఇందులో విలేజ్ ప్రసెడెంట్ సాయి కుమార్, మాసం మహేష్, సంగెం బీమా రాజేష్,నీలి అరవింద్,గొట్టం సతన్న, చాకలి గంగన్న,గొల్లపెల్లి రవి, బుర్ర గంగాగౌడ్, బుర్ర లింగగౌడ్, బుర్ర నరేష్ గౌడ్,తొట్ల మల్లికార్జున్,ధరంసోత్ ఉదయ్,తదితరులు ఉన్నారు.



### పిల్లలకు మంచి భవిష్యత్తు అందించేందుకు

# సమిష్టిగా కృషి చేయాలి

### - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**నస్పూర్,ఫిబ్రవరి 8, సూర్య మేజర్ న్యూస్ :**

పిల్లలకు మంచి భవిష్యత్తు అందించేందుకు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు సమిష్టిగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. జిల్లా కేంద్రంలోని బ్రిలియంట్ మోడల్ స్కూల్ స్థాపించి 30



సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమానికి పాఠశాల యాజమాన్య ప్రతినిధి సిరిపురం సత్యనారాయణతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తులో ఉపాధ్యాయుల పాత్ర అనిర్వచనీయమైనదని, తల్లిదండ్రులు పిల్లల దైనందిన ప్రవర్తనను గమనిస్తూ వారి క్షేమం కోసం కృషి చేయాలని తెలిపారు. పిల్లల భవిష్యత్తు కొరకు ముందస్తు ప్రణాళికలు ఏర్పాటు చేసుకోవాలని, ప్రపంచంలోనే మన దేశంలో పిల్లల సంక్షేమం కోసం అధిక ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. విద్యార్థులకు బాల్యం నుండి చదువుతో పాటు సామాజిక బాధ్యత, ఆటలు, కళలు ఇతర రంగాలలో వారికి గల ఆసక్తిని గుర్తించి ఆయా రంగాలలో వారు రాణించే విధంగా ప్రోత్సహించాలని తెలిపారు. పిల్లలకు టీం వర్క్ వల్ల కలిగే ఉపయోగాలను వివరించాలని, కలిసి పని చేస్తే సాధించలేనిది అంటూ ఏదీ లేదని తెలియజేయాలని అన్నారు. ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని పట్టుదల, ఏకాగ్రత, ఇష్టంతో కృషి చేసి సాధించాలని, ఈ క్రమంలో ఎదురయ్యే సవాళ్లను తెలివితో ఎదుర్కోవాలని అన్నారు. గత 30 సంవత్సరాలుగా ఈ పాఠశాలలో విద్య అభ్యసించిన ఎంతో మంది ఎన్నో రంగాలలో రాణిస్తూ ఉన్నత స్థానాలలో నిలిచారని, వారి స్ఫూర్తితో విద్యార్థులు ఎంచుకున్న లక్ష్యాలు సాధన కోసం కృషి చేయాలని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థుల్లో నైతిక విలువలు పెంపొందించాలి

**భైంసా రూరల్,ఫిబ్రవరి 08,సూర్య మేజర్ న్యూస్**

భైంసా మండలం చుచుంద్ గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఆవరణలో గ్రామీణ సపోర్ట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో



నిర్వహించబడుతున్న గ్రామ విద్యా ప్రాజెక్టులో భాగంగా పాఠశాలలో వాలంటీర్ గా సేవలందిస్తున్న పద్మకు 10 నెలలకు సంబంధించి 40వేల రూపాయల చెక్కును ఫౌండేషన్ చైర్మన్ నరేష్ కడారి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతో పాటు నైతిక విలువలు పెంపొందించాలని, సమాజ భాగస్వామ్యంతోనే ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం అవుతాయని అందుకు ప్రతి ఒక్కరూ సహకారం అందించాలని,యువత సన్మార్గంలో నడవాలని అన్నారు అనంతరం విద్యార్థులకు నోటు పుస్తకాలు అందజేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ చైర్మన్ నరేష్ ను పలువురు అభినందించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సురేష్,వెంకటేష్,ఉపాధ్యాయులు గణపతి,పండరి,జి.రాజేశ్వర్,రోహిత్,మహేష్,రమేష్,గ్రామస్తులు,విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



## ఈ వి ఎం రక్షణ దిశగా పటిష్టమైన చర్యలు

### - జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వెంకటేష్ దోత్రే

**ఆసిఫాబాద్ ప్రతినిధి 8 జనవరి సూర్య మేజర్ న్యూస్**

ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల రక్షణ దిశగా సంబంధిత అధికారుల సమన్వయంతో పటిష్టమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని ఈ. వి. ఎం. గోదాము వద్ద రక్షణ చర్యలు, ఈ. వి. ఎం. గోదాముకు వేసిన సీళ్ళు, గోదాములో భద్రపరిచిన కంట్రోల్ యూనిట్లు, బ్యాలెట్ యూనిట్లు, వి. వి. ప్యాట్లను భద్రపరిచిన తీరును సి. సి.



కెమెరాల ద్వారా పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల రక్షణ దిశగా తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. భద్రత సిబ్బంది ఎల్లప్పుడు అప్రమత్తంగా ఉండాలని, సి. సి. కెమెరాలు ఎల్లవేళలా పని చేయాలని, సంబంధిత అధికాలు నిరంతరం పర్యవేక్షిస్తూ తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల పర్యవేక్షకులు సునీల్, నాయబ్ తహసిల్దార్ శ్యామ్ లాల్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సదర్మాట్ నీటిని మే నెల మొదటి వారం వరకు విడుదల చేయాలి

### - రైతులపై ఆగ్రహించిన జే ఈ విశాల్ పై అధికారులు చర్యలు తీసుకోవాలి - ఎమ్మార్వోకి వినతి పత్రాన్ని అందించిన రైతులు

**కడెం,ఫిబ్రవరి 8,సూర్య మేజర్ న్యూస్ :**

కడెం మండలంలోని లింగాపూర్ గ్రామంలోని రైతు వేదిక వద్ద శనివారం సదర్మార్ట్ నీటి విడుదల గురించి రైతులతో సమావేశాన్ని అధికారులు ఏర్పాటు చేయడం జరిగింది. ఇందులో కడెం మండల ఎమ్మార్వో, ఏడి ఏవో,ఇరిగేషన్ డిఈ,పలు అధికారులతో పాటు మండలంలోని లింగాపూర్, సారంగాపూర్ , మాసాయిపేట, ఎల్లగడప, దిల్దార్ నగర్, మద్దిపడగా, చిట్యాల, నర్సాపూర్, బెల్లాల్, లక్ష్మీసాగర్ , నచ్చన్ ఎల్లాపూర్, పాత మద్దిపడగ గ్రామాల రైతులు పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా రైతులు అధికారులతో మాట్లాడుతూ సదర్మాట్ కాలువ నుండి పంట పొలాలకు నీటిని రోజువారిగా విడుదల చేయాలని, ఆయకట్టుకు నీటి విడుదల చివరి తేదీ మే నెల మొదటి వారం వరకు నీటిని సక్రమంగా విడుదల చేయాలని తద్వారా సదర్మాట్ ఆయకట్టు రైతులకు మేలు జరుగుతుందని రైతులు అధికారులకు తెలిపారు.

### రైతులపై ఆగ్రహించిన జే.ఈ విశాల్ పై చర్యలు తీసుకోవాలి

కడెం మండలంలోని లింగాపూర్ గ్రామ రైతువేదిక వద్ద రైతులపై కోపంతో సదర్మాట్ కాలువ మీద పనిచేస్తున్న విఠల్ పై తక్షణమే చర్యలు తీసుకోవాలని లింగాపూర్ , మాసాయిపేట సారంగాపూర్ గ్రామ రైతులు తాసిల్దార్ ను కలిసి వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ సదర్ మార్ట్ నీటి విడుదల గురించి జేఈ విశాల్ ని రైతులు నీటి విడుదల గురించి మాట్లాడగా ఆ వెంటనే రైతులపై ఆగ్రహించి మీ గ్రామాల వైపు నీటిని ఇవ్వడం కుదరదు, మీకు తెలిసిన అధికారులకు చెప్పుకున్న ఏం పరవాలేదు అంతేగాని మీ గ్రామాల వైపు నీటిని ఇవ్వడం మాత్రం కుదరదు అని రైతులపై ఆగ్రహించారనీ రైతులు ఎమ్మార్వో కి తెలిపారు. మీరు ఇలా మాట్లాడడం సరైనది కాదు అని రైతులు విశాల్ కి తెలియజేసిన , వినకుండా రైతులపై ఆగ్రహించి ఈ విషయాన్ని మీరు ఎంతటి అధికారికి తెలియజేసిన కూడా మీ గ్రామాల వైపు నీటి రావడం కుదరదు అని తేల్చి చెప్పారని రైతులు ఎమ్మార్వో కి విశాల్ గురించి తెలిపారు. ఈ విధంగా రైతులపై దురుసుగా మాట్లాడిన జేఈ విశాల్ పై తక్షణమే చర్యలు తీసుకోవాలని రైతులు తెలిపారు. ఇందులో లింగాపూర్,మాసాయిపేట,సారంగాపూర్ గ్రామస్తులు ఉన్నారు.



## కందుల కొనుగోలు ప్రారంభం

**నార్నూర్ ఫిబ్రవరి 8,సూర్య మేజర్ న్యూస్**

నార్నూర్ మండల కంద్రంలో సహకార సంఘం ఆధ్వర్యంలో కందుల



కొనుగోలును ప్రారంంచారు. రైతులు పంటను తేమ లేకుండా తీసుకోని రావాలని రావాలని సీఈఓ గణేష్ అన్నారు. కొనుగోలు సందర్భంగా రైతులకు శాలువ తో సన్మానం చేశారు. కార్యక్రమంలో అగ్రికల్చర్ ఆఫీసర్ అకాష్, సీఈఓ గణేష్ రైతులు రాము పటేల్, భూపేందర్, ఓసామా,రైతులు సిబ్బంది పాల్గొన్నారు.

### అక్రమంగా తరలిస్తున్న

# పిడిఎస్ బియ్యం పట్టివేత

**భైంసా టౌన్,ఫిబ్రవరి 08,సూర్య మేజర్ న్యూస్**

భైంసా పట్టణంలో అక్రమంగా తరలిస్తున్న 362 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యాన్ని నిర్మల్ జిల్లా పోలీసులు పట్టుకున్నారు. శుక్రవారం రాత్రి భైంసా ఎక్స్ రోడ్ వద్ద మహారాష్ట్ర నుంచి నిర్మల్ వైపు వస్తున్న 12 టైర్ల



లారీ అనుమానాస్పదంగా ఉండడంతో పోలీసులు తనిఖీ చేయగా బియ్యం అక్రమ రవాణా వ్యవహారం బయటపడింది. కార్ యజమాని ఫిర్యాదుతో భైంసా పోలీసులు స్పందించి అనుమానాస్పదంగా సమాధానాలు ఇచ్చిన లారీ డ్రైవర్‌ను అదుపులోకి తీసుకుని బియ్యాన్ని పరిశీలించగా పీడీఎస్ బియ్యాన్ని పాలిష్ చేసి సన్నగా మార్చి అక్రమ రవాణా చేస్తున్నారని తెలుసుకున్నారు. ఈ ఘటనపై జిల్లా ఎస్పీ జానకి షర్మిల మాట్లాడుతూ నిర్మల్ జిల్లాలో పీడీఎస్ బియ్యాన్ని తక్కువ ధరకు కొనుగోలు చేసి మహారాష్ట్రలోని గోప్యమైన మిల్లుల్లో పాలిష్ చేసి కొత్త బ్రాండ్లతో విక్రయించే వ్యవస్థను ఛేదించాం అని తెలిపారు. ఇలాంటి అక్రమ దందాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం అని అన్నారు. ఈ కేసును మరింత లోతుగా దర్యాప్తు చేసేందుకు భైంసా ఏఎస్పీ అవినాష్ కుమార్ ఐపీఎస్‌కు ప్రత్యేక బాధ్యతలు అప్పగించామని,నిందితులపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్పీ వెల్లడించారు. ఈ దాడిలో విశేషంగా పనిచేసిన పోలీసు బృందాన్ని ప్రత్యేకంగా అభినందించారు

## బిజెపి పార్టీ మండల నూతన అధ్యక్షుడీ కి సన్మానం

**సారంగాపూర్, ఫిబ్రవరి 8 సూర్య మేజర్ న్యూస్**

బిజెపి పార్టీ సారంగాపూర్ మండల అధ్యక్షుడిగా ఎన్నికైన కాల్వ నరేష్ ని మండల బిజెపి సీనియర్ నాయకులు కార్యకర్తలు ఘనంగా శాలువాతో సత్కరించి పుష్పగుచ్చం అందజేశారు. ఈ సందర్భంగా కాల్వ నరేష్ మాట్లాడుతూరీ ప్రజల సమస్యలను తీర్చడానికి ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి సహకారంతో ముందుకు వెళ్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రామ్ శంకర్ రెడ్డి, సాహెబ్ రావు, గంగా రెడ్డి చెన్నే రాజేశ్వర్,ఎల్లన్న, భూమా రెడ్డి,శేఖర్ గౌడ్,తిరుమల చారి,విరయ్య,కరుణ సాగర్ రెడ్డి,లక్ష్మణ్,చిన్నయ్య,భీమా లింగం, అంబాజీ, శివరాం శేఖర్, రాము,నర్సయ్య, నారాయణ తదితరులు ఉన్నారు.



### రాష్ట్ర బడ్జెట్లో విద్య రంగానికి
# 20 శాతం నిధులు కేటాయించాలి
### - పీ డీ ఎస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షులు డి.శ్రీకాంత్

**మంచిర్యాల ఫిబ్రవరి 08, సూర్య మేజర్ న్యూస్ :**
రాష్ట్ర బడ్జెట్లో విద్య రంగానికి 20 శాతం నిధులు కేటాయించాలని పీ డీ ఎస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షులు డి.శ్రీకాంత్ డిమాండ్ చేశారు.



శనివారం ఐ బీ చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహం ఎదుట విద్యార్థి సంఘాల నాయకులతో కలిసి నిరసన తెలిపి స్థానిక కలెక్టరేట్ కార్యాలయంలో కలెక్టర్ ను కలిసి వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్య అనేది సమానత్వం సాధించటానికి శక్తివంతమైన ఆయుధం అన్నారు. రాష్ట్రంలో కేజీ నుండి పీజీ వరకు ఉచిత విద్య అందిస్తానని చెప్పి గద్దెకెక్కిన తెరాస ప్రభుత్వం విద్యారంగానికి నిధులు గణనీయంగా తగ్గించడాని తప్పుపట్టారు. తద్వారా ప్రభుత్వ విద్య విద్వంసం అయిందని బాధపడ్డాడు. విద్యపై గత పాలకుల నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ ఎన్నికల సమయంలో పౌర సమాజం ఎలుగెత్తి చాటిందని . పాలక ప్రభుత్వం కూడ రాష్ట్రంలో విద్యకు తగిన ప్రాధాన్యత నిస్తాననే వాగ్దానంతో గెలిచారని తెలిపారు. కానీ 2024%-%25 బడ్జెట్లో విద్యకు కేటాయించింది కేవలం 7.3% మాత్రమే. ఇది దేశంలోని ఇతర రాష్ట్రాలలో విద్యకు కేటాయించిన బడ్జెట్ సగటు 14.7% లో సగము కన్నా తక్కువే అన్నారు. బడ్జెట్ కేటాయింపులు తక్కువగా ఉండటం వలన పాఠశాల విద్యా నాణ్యతలో పర్ఫామెన్స్ గ్రేడింగ్ ఇండెక్స్ ప్రకారం 36 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలు ఉంటే తెలంగాణ రాష్ట్రం 35వ స్థానానికి దిగజారిందని తెలిపారు . కాలేజీలలో, యూనివర్సిటీలలో మౌలిక వసతులు లేక, వనరులు లేక, బోధన, బోధనేతర సిబ్బంది నియామకాలు లేక విద్యా ప్రమాణాలు అడుగంటి పోతున్నాయి అన్నారు.ఇప్పటికైనా సమాజంలో విద్య యొక్క ప్రాధాన్యతను గుర్తించి, రాష్ట్ర బడ్జెట్లో విద్యకు కనీసం 20 శాతం నిధులు కేటాయించాలని, అలా కేటాయించిన నిధులు ప్రభుత్వ విద్యాసంస్థల అభివృద్ధికి మాత్రమే ఖర్చు పెట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### మండల కేంద్రంలో
# బిజెపి నాయకుల సంబరాలు

**సారంగాపూర్, ఫిబ్రవరి 8, సూర్య మేజర్ న్యూస్**
ఢిల్లీలో బీజేపీపార్టీ భారీ మెజార్టీతో గెలవటంతో సారంగాపూర్ మండల కేంద్రంలో అంబేద్కర్ కూడలిలో బీజేపీ నాయకుల ఆధ్వర్యంలో శనివారం సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా బాణసంచాలు పేల్చి, స్వీట్లు పంచుకున్నారు,గతంలో అప్ పార్టీ తప్పుడు హామీలు ఇచ్చి అవినీతి మయమైపోయిందని ప్రజలను మోసం చేసిన అప్ పార్టీని ఢిల్లీ ప్రజలు తిరస్కరించారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కాల్వ నరేష్, సీనియర్ నాయకులు రామ్ శంకర్ రెడ్డి, సాహెబ్ రావు, గంగా రెడ్డి చెన్న రాజేశ్వర్,ఎల్లన్న, శేఖర్ గౌడ్,తిరుమల చారి,విరయ్య,కరుణ సాగర్ రెడ్డి,లక్ష్మణ్, భీమా లింగం, అంబాజీ, శివరాం శేఖర్, రాము,నర్సయ్య, నారాయణ తదితరులు పాల్గొన్నారు.



### విద్యార్థుల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం విఫలం.
### - ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు శనిగారపు రజనీకాంత్

**నస్పూర్, ఫిబ్రవరి 08,సూర్య మేజర్ న్యూస్:**
రాష్ట్రంలో విద్యార్థుల సమస్యలను పరిష్కరించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు శనిగారపు రజనీకాంత్ అన్నారు. శనివారం నస్పూర్ పట్టణంలో ఎస్ఎఫ్ఐ 5వ జిల్లా మహాసభలను జిల్లా అధ్యక్షుడు దాగం శ్రీకాంత్,



కార్యదర్శి ఈదునూరి అభినవ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా రాష్ట్ర ఉపాధ్యక్షుడు శనిగారపు రజనీకాంత్ హాజరై ప్రసంగించారు.ప్రభుత్వం విద్యార్థుల స్కాలర్షిప్, మెస్,కాస్మోటిక్ చార్జీలు విడుదల చేయడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.గురుకులాలు సమస్యలకు నిలయంగా మారాయని, ప్రభుత్వం విద్యార్థుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందన్నారు. ప్రభుత్వ పాఠశాలలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను వెంటనే భర్తీ చేయాలన్నారు. యూనివర్సిటీలకు ప్రత్యేక బడ్జెట్ ను కేటాయించి అభివృద్ధి కోసం పాటుపడాలని కోరారు.ప్రతి జిల్లాకు ఒక ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటు చేయాలన్నారు. గురుకులాలకు పక్కా భవనాలు నిర్మించాలని, గర్ల్స్ హాస్టల్స్ సమస్యలను పరిష్కరించాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో కనీసం విద్యాశాఖకు మంత్రి లేని పరిస్థితి నెలకొందని ఎద్దేవా చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి దుంపల రంజిత్ కుమార్, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి మోహన్, జిల్లా కమిటీ సభ్యులు, మండల కమిటీ సభ్యులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

### అయోధ్య పురవిధుల్లో జాం గ్రామ యువకులు

**సారంగాపూర్, పీబ్రవరి 8, సూర్య మేజర్ న్యూస్**
సారంగాపూర్ మండల్ జాం గ్రామానికి చెందిన యువకులు కుల మాత బేధం లేకుండా ప్రాంత బేధం లేకుండా మేమందరం భారత మాత బిడ్డలుగా హిందూత్వాన్ని చాటుతూ దేశం నలుమూలల నుండి



కుంభమేళా పుణ్యస్నానం కాగానే కాశీ విశ్వనాదుడిని ఓం నమః శ్శివాయ అంటూ అయోధ్య లో జై శ్రీ రామ్ అని గర్జిస్తూ దాదాపుగా ప్రయాగరాజ్ నగరానికి ముందు 20 కిలోమీటర్స్ నుండి ట్రాఫిక్ కోట్లాది భక్త జనానికి ఏ మాత్రం ఆటంకం లేకుండా ఉత్తరప్రదేశ్ అధికార యాత్రంగానికి,దేశప్రజలకు సేవలో నిమగ్నం చేసిన ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి కి ధన్యవాదాలు తెలిపారు. అనంతరం పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు.

### ఫిబ్రవరి 15 న సేవాలాల్ జయంతిని
### సెలవు దినంగా ప్రకటించాలి

**సారంగాపూర్, పిబ్రవరి 8, సూర్య మేజర్ న్యూస్**
గిరిజనుల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతిని ప్రభుత్వం సెలవుదినంగా ప్రకటించాలని లంబడి ఐక్య వేదిక నిర్మల్ జిల్లా ఇంచార్జి ఆడే అంబాజీ నాయక్ డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా మాట్లాతూ రాష్ట్ర ప్రభుత్వం బంజారాలను గుర్తించి సేవలాల్ మహరాజ్ జయంతి అధికారికంగా నిర్వహించడం అభినందనియం అని అన్నారు. సెలవుదినంగా ప్రకటించలని కోరారు.

### కొత్త రేషన్ కార్డులంటూ
### ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం

**భైంసా టౌన్,ఫిబ్రవరి 08,సూర్య మేజర్ న్యూస్**
కొత్త రేషన్ కార్డుల కోసం దరఖాస్తులు మీ సేవలో చేసుకోవాలని శుక్రవారం నుండి సోషల్ మీడియాలో ప్రచారం కావడంతో ప్రజలందరూ మీసేవ సెంటర్ల వద్ద క్యూ కట్టారు.కాని ప్రజలకు మళ్ళీ మోసమే జరిగింది.తీరా మీ సేవలో అప్లయ్ చేసుకుందామని వెళ్లే సరికి మీ సేవ



సెంటర్ ఆపరేటర్స్ ఇలా వివరణ ఇవ్వడం జరిగింది.ప్రజాపాలన కార్యక్రమంలో సమర్పించిన మాన్యువల్ దరఖాస్తులను పరిశీలించి, ఆ దరఖాస్తుల ఆధారంగానే కొత్త రేషన్ కార్డులను మంజూరు చేయాలని ప్రభుత్వం ఆలోచిస్తున్నట్లు తెలిపింది.అందుకే డూప్లికేట్ ప్రక్రియను నివారించేందుకు మీసేవా కేంద్రాల ద్వారా మరోసారి కొత్త దరఖాస్తుల స్వీకరణను నిలిపివేసింది.అని చెప్పడంతో నిరాశగా వెనుతిరిగి వెళ్లిపోయారు.ఏది ఏమైన ప్రజలకు మాత్రం రేషన్ కార్డు వస్తుందో లేదో అని చాలా ఆందోళన చెందుతున్నారు. ఇలా మోసపూరిత ప్రకటనల ద్వారా ప్రజలను ఇబ్బంది పెడితే మాత్రం అస్సలు సహించేది లేదని జనసేన పార్టీ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఉపాధ్యక్షులు సుంకేట మహేష్ బాబు డిమాండ్ చేయడం జరిగింది.

### వివాహ వేడుకలకు హాజరయిన బోథ్ ఎమ్మెల్యే

**ఇచ్చోడ,ఫిబ్రవరి 08,సూర్య మేజర్ న్యూస్**
ఇచ్చోడ మండలంలోని కోకస్ మన్నూర్ గ్రామానికి చెందిన ఎమ్మెల్యే (క్లాస్మేట్) ఆడెపు శ్రీనివాస్ కుమార్తె వివాహం మండల కేంద్రంలో గల



గంగారెడ్డి గార్డెన్లో జరిగింది. ఇట్టి వివాహ వేడుకకు బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ హాజరయి నూతన వధూవరులను ఆశీర్వదించారు. అదేవిధంగా ఇచ్చోడ మండల కేంద్రంలోని రాయల్ ప్యాలెస్ గార్డెన్లో జరిగిన గెర్జామ్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు గోవర్ధన్ కూతురి వివాహ వేడుకకు హాజరయి నూతన వధూవరులను ఆశీర్వదించారు. వీరి వెంట మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### ఎడ్లబండిని ఢీకొని భవన నిర్మాణ కార్మికుడు మృతి

**వాంకిడి ఫిబ్రవరి 8,సూర్య మేజర్ న్యూస్**
పనులు ముగించుకుని ఇంటికి వెళ్తున భవన నిర్మాణ కార్మికుడు ఎదురుగా వస్తున్న ఎడ్ల బండిని ఢీకొని మృతి చెందిన ఘటన శుక్రవారం సాయంత్రం మండలంలో చోటుచేసుకుంది. ఎస్సై ప్రశాంత్ తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని కోపగూడ గ్రామానికి చెందిన సిడాం మంగేష్ (35) భవన నిర్మాణ కార్మికుడిగా పనులు చేసుకుంటూ జీవితం సాగిస్తున్నాడు. ఈ క్రమంలోనే సమీప గ్రామంలో శుక్రవారం మేషన్ పనులకు వెళ్లి సాయంత్రం ఇంటికి తిరిగి వస్తుండగా ఎదురుగా వస్తున్న ఎడ్ల బండిని వేగంగా ఢీకొన్నాడు. దీంతో అతని ఛాతిపై బలమైన గాయాలు అయ్యాయి. గమనించిన స్థానికులు అంబెలెన్స్ కు సమాచారం అందించారు. వెంటనే ఆసిఫాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా పరిశీలించిన డాక్టర్లు అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. మృతుడి భార్య కళావతి శనివారం ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

### నిరుపేద కుటంబానికి నిత్యావసర సరుకుల పంపిణీ

**బెల్లంపల్లి, ఫిబ్రవరి 8, సూర్య మేజర్ న్యూస్:**
బెల్లంపల్లి పట్టణంలోని అశోక్ నగర్ బస్తి 26వ వార్డులో ఇటీవల నిరుపేద కుటుంబానికి చెందిన శిరీష అనారోగ్యంతో మరణించారు. ఆ కుటుంబానికి మేమున్నామని భరోసా ఇస్తూ శనివారం రోజున వారి కుటుంబ సభ్యులకు నిత్యవసర సరుకులు మరియు ఆర్థిక సహాయం అందించిన బస్తీ వాసులు చిప్ప మనోహర్, కుంభాల రాజేష్, సాయికుమార్, సలీం, అయిల్ల పోషం, జాఫర్ తదితరులు పాల్గొన్నారు.



### సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్
### నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

**భైంసా టౌన్,ఫిబ్రవరి 08,సూర్య మేజర్ న్యూస్**
సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ నేషనల్ చైర్మన్ డాక్టర్ కొప్పుల విజయ్ కుమార్ ఆదేశానుసారం సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ వారి సేవా కార్యక్రమాలను గుర్తించి బైంసా రజస్వ మండలాధికారి,సబ్ డివిజనల్ మెజిస్ట్రేట్ కోమల్ రెడ్డి నూతన సంవత్సర క్యాలెండర్ ను



ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఉత్తర తెలంగాణ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ సాపపండరి,బైంసా మండల డైరెక్టర్ ఆడేల్లి సాయికిరణ్,లీగల్ అడ్వైజర్ ప్రకాష్, ప్రవీణ్‌పటేల్,సూర్యవంశీ సాయినాథ్,జాంగం రాములు, తదితరులు పాల్గొన్నారు.

